

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



సోమవారం, 04 మార్చి 2024



## నువ్వు సిద్ధం అంటే నీకు యుద్ధమే

శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల, జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా శ్రీమతి లోకం మాధవిని ప్రకటించిగా ఆదివారం నెల్లిమర్లలో కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికి నెల్లిమర్ల నలుమూలల నుండి పార్టీ కార్యకర్తలు, వీర మహిళలు జనసైనికులు, మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీమతి లోకం మాధవి మాట్లాడుతూ ఇది మనం చేసుకున్న అదృష్టమని పవన్ కళ్యాణ్ నోటివెంట మొదటి పేరు నెల్లిమర్ల నియోజకవర్గం రావడం ఇప్పటివరకు మనం చేసిన కష్టం యొక్క ఫలితమే అని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఈ జగనాసురుడిని, వైకాపా ప్రభుత్వాన్ని దింపే విధంగా అందరూ కృషి చేయాలని తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో చేయవలసిన కార్యాచరణ, తెలుగుదేశం పార్టీ నేతలతో, కార్యకర్తలతో, ఎలా ముందుకు సాగాలి అనేదానిపై నాయకులకు జనసైనికులకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలకు సంసిద్ధం కావాలని ఈ రెండు నెలలు అహర్నిశలు శ్రమించి పార్టీ యొక్క గాజు గ్లాస్ గుర్తుని ప్రజల్లోకి బలంగా తీసుకొని వెళ్లి చెప్పాలని వివరించారు. మన ప్రభుత్వం రావడం ద్వారా మన ప్రాంత సమస్యలు తీరుతాయని, లేని ఎడరా తన సొంత ఖర్చుతోనైనా ప్రాంతాభివృద్ధికి తోడ్పడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీమతి లోకం మాధవి సమక్షంలో జనసేనలో చేరికలు



శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల మండలం, మోయిదా పంచాయతీ నుండి మీసాల గౌరీ నాయుడు తన అనుచర వర్గంతో జనసేన పార్టీ ముంజేరు కార్యాలయంలో నెల్లిమర్ల నియోజకవర్గం జనసేన టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి లోకం మాధవి ఆధ్వర్యంలో జనసేన తీర్థం పుచ్చుకోవడం జరిగింది. గత నాలుగేళ్లుగా వైకాపా ప్రభుత్వ ఆధిపత్య ధోరణి, ప్రాంతంలో లేని అభివృద్ధి, స్థానిక వైకాపా నేతల తీరుపై విసుగు చెంది జనసేన పార్టీ కండువా కప్పుకున్నామని తెలియజేశారు. అలాగే శ్రీమతి లోకం మాధవి ఆలోచనా విధానం, ఈ ప్రాంతం పైన తమకి ఉండే మక్కువ, అలానే ప్రజలలో మాధవి గారికి ఉండే ఆదరణ చూసి శ్రీమతి లోకం మాధవితో పని చేయాలనే ఆలోచన జనసేన పార్టీలో చేరేదుకు ఒక కారణమని వెల్లడించారు. లోకం మాధవి మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేసే ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలి అని, బిడ్డల భవిష్యత్తు బాగుండాలి అంటే అందరూ ఒక తాటిపైకి వచ్చి ఈ జగనాసురుడుని కలసికట్టుగా ఎదుర్కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## చేగొండి సూర్య ప్రకాష్ పై ధ్వజమెత్తిన పంతం నానాజీ

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్ నియోజకవర్గం జనసేన పార్టీ గంగరాజు నగర్ రోడ్ నెం.1 లో గల కార్యాలయంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో హరిరామ జోగయ్య కుమారుడు సూర్య ప్రకాష్ మా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను జనసేన నాయకులతో కలిసి ఖండించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ చేగొండి సూర్య ప్రకాశరావు గతంలో వైసిపిపై మాట్లాడిన మాటలు గుర్తు చేసుకోవాలి అని, దొంగలే జైలు పక్షుల పార్టీలోకి వెళ్తారని, వెళ్లినవారు కూడా దొంగలే అని అన్నావు. నేను దొంగ అని తెలిసిన తర్వాతే ఆపార్టీలోకి వెళ్ళినట్లుగా ఉంది మీ వ్యవహారం. మా పార్టీలో ప్రజాస్వామ్యం లేదు అంటున్నారు. నీలాంటి కోవర్టులు ఉన్నారు కాబట్టే పవన్ కళ్యాణ్ జాగ్రత్తగా ఆచి తూచి అడుగులు వేస్తున్నారు. పవన్ కళ్యాణ్ ని తిడితేనే పార్టీలో పదవి వస్తుందని మీ ఆలోచన, మీరు వైసీపీలోకి రెండు కారణాలతో వెళ్ళి ఉండాలి. ఒకటి సీటు కోసం, రెండవది డబ్బులు కోసం, సీటు మీకు ఎలాగూ ఇవ్వరు. ఇక రెండో విషయం సంగతి అనేది మీరు అందరికి కొంచెం క్లారిటీ ఇవ్వాలి? మీ నాన్న రికమండేషన్ తోనే మీకు పిఎసిలో చోటు దక్కింది, అది మర్చి పోవద్దు. మీ నాన్న హరి రామ జోగయ్య మీ ఐడెంటిటి, వారు లేకపోతే మీరు జీరో.

పార్టీలో క్రమశిక్షణగా మెలిగేలా చేసే హక్కు అధ్యక్షునికి ఉంటుంది. పవన్ కళ్యాణ్ పై అవాకులు, చవాకులు మరొకసారి పేలితే గౌరవంగా ఉండదు. మాలాంటి జనసైనికులు వీర మహిళల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది. మీరు ఓడిపోయే పార్టీలోకి వెళ్ళటం సంతోషకరం. పవన్ కళ్యాణ్ ని చూస్తే లక్షల కోట్లు దోచుకున్న దొంగ కూడా వణికిపోతున్నాడు. మీరు జనసేన పార్టీ కి ఏవిధంగా కూడా అభివృద్ధి చేసింది లేదు. మీరు వైసిపి లోకి ఏ ఉద్దేశంతో వెళ్లారు ప్రజలకు తెలియజేయాలి. ఈ కార్యక్రమంలో కరెడ్ల గోవింద్, బండారు మురళి, శిరంగు శ్రీనివాస్, సోదే ముసలయ్య, తాటికాయల వీరబాబు, పుల్ల శ్రీరాములు, పుల్ల శ్రీనివాస్, సింహాద్రి, గవర శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.




## కొణిదల విజయం కొట్టే లక్ష్యం



శతఘ్ని న్యూస్: నెల్లూరు, కొణిదల విజయం కొట్టే లక్ష్యం అంటూ నెల్లూరు సిటీలో ప్రారంభమైన జనసేన తెలుగుదేశం ప్రచార రథాల యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని పవన్ కళ్యాణ్ కి మద్దతుగా నెల్లూరు జిల్లా నుంచి వెళ్లి అమెరికా సాఫ్ట్వేర్ కంపెనీలో అగ్రగామిగా నిలిచిన కొట్టే ఉదయ భాస్కర్ ఆధ్వర్యంలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రచార నిర్వహించేందుకై ఏర్పాటు చేసిన 25 ప్రచార రథాలను నెల్లూరు సిటీ మూడో డివిజన్ డిజిపి కళ్యాణమండపం పక్కన గల వెంకటేశ్వర స్వామి ఆలయం నందు పూజ చేసి లాంఛనంగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, సిటీ పట్టణ అధ్యక్షుడు మామిడాల మధు జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర రామిరెడ్డి, అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకుడు ఏటూరి రవికుమార్, హర గోపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు నగరం నాలుగు వైపులా ఏ సందును అడిగినా అభివృద్ధికి కారణం నారాయణ అంటూ తెలుపుతారు. నెల్లూరు సిటీలో జనసేన నాయకులు వేములపాటి అజయ్ సూచనలతో పనిచేసే పొంగూరు నారాయణని గెలిపించేందుకు జనసేన నాయకులందరూ సిద్ధమని తెలిపారు. చిన్నపిల్లాడ్ని అడిగినా ఈరోజు సిటీలో గెలిచేది నారాయణ అని చెప్పారు. ఇటువంటి ప్రతిష్టాత్మక నిర్ణయాలకు కట్టుబడి సీట్ల ఎంపికను చేసిన పవన్ కళ్యాణ్ నిర్ణయానికి జనసేన పార్టీ వారందరూ కట్టబడి ఉన్న కట్టుబడి ఉన్నారు, వారి నిర్ణయం మేరకు పొంగూరు నారాయణని గెలిపించుకొని తీరుతామని తెలిపారు. వైయస్ఆర్సీపీ 2019లో నుంచి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన అభివృద్ధి ఎక్కడకక్కడే నిలిచిపోయిందని నారాయణని గెలిపించి అభివృద్ధి పథంలో నెల్లూరు నడిపించాలని కోరారు. అమెరికాలోని సాఫ్ట్వేర్ కంపెనీలకు అగ్రగామిగా నిలిచిన కొట్టే ఉదయ భాస్కర్ సొంత రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు తన వంతు సహాయంగా ఈ ప్రచార రదాలను ప్రారంభించడం అభినందనీయమని ఆయన లక్ష్యం నెరవేరి ప్రజాప్రభుత్వం ఏర్పడి కొణిదల పవన్ కళ్యాణ్ అలాగే నారా చంద్రబాబునాయుడు అద్భుతమైన మెజారిటీతో గెలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, సిటీ అధ్యక్షుడు మామిడాల మధు, హరగోపాల్, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర రామిరెడ్డి, జనసేన సీనియర్ నాయకుడు రవికుమార్, శేఖర్ రెడ్డి, వీర మహిళలు కృష్ణవేణి, నాగరత్నం, కస్తూరి, హసీనా, రేణుక, రాధమ్మ, నిర్మల, నందిని, జనసేన నాయకులు సూరి, శీను శరవణ, హేమచంద్ర యాదవ్, ప్రసన్న, వర, బన్నీ, ప్రశాంత్ గౌడ్, తెలుగుదేశం నాయకులు శ్రీనివాసులు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బొలిశెట్టి ఆధ్వర్యంలో మెగా టోర్నమెంట్ లీగ్



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గం, జనసేన పార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ తనయుడు రాజేష్ నిర్వహించిన టెన్నిస్ బాల్ మెగా టోర్నమెంట్ లీగ్ ఆదివారం జరిగిన ఫైనల్ లో బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మొదటి బహుమతి 30,000 రెండవ బహుమతి 20,000 ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ 6,000 మరియు ట్రోఫీలను విజేతలకు బొలిశెట్టి శ్రీనివాస్ మరియు రాజేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు మరియు వీర మహిళలు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 04 మార్చి 2024




## శ్రీమతి వినుత కోటా ఆధ్వర్యంలో మద్యపాన నిషేధం చెయ్యనందుకు నిరసన ర్యాలీ




శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి మద్యపాన నిషేధం పై మాట తప్పి, మడమ తిప్పి మద్యపాన నిషేధం హామీ అమలు చెయ్యనందుకు శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా ఆదివారం పెద్ద ఎత్తున వందల మంది నియోజకవర్గ మహిళలతో కలిసి మద్యం దుకాణం ముందు ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి మద్యపానంతో అభిషేకం చేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అనంతరం శ్రీకాళహస్తి పట్టణంలో రామసేతు వంతెన దగ్గర ఉన్న మద్యం షాప్ నుండి పెళ్లి మండపం మీదుగా నాలుగు మాడ వీధుల్లో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్యపాన నిషేధం పేరుతో 2019 ఎన్నికల్లో మహిళల ఓట్లతో గెలిచిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మద్యం ఆదాయంతోనే ప్రభుత్వాన్ని నడుపుతున్న అసమర్ధుడు, మోసగాడు జగన్ అన్నారు, 2024 ఎన్నికలకి పూర్తిగా మద్యం షాపులు తొలగించి ఓట్లకు వస్తానన్న జగన్ ఇప్పుడు ఏమి మొహం పెట్టుకుని ఓట్లకు వస్తాడని, మానిఫెస్టోలో ఉన్న అంశాలు బైబిల్ గాను, ఖురాన్ గాను, భగవద్గీతగా భావిస్తానని ప్రగల్భాలు పలికే జగన్ మద్యపాన నిషేధంలో హామీ నిలబెట్టుకొలేనిదానికి ఏమి సమాధానం చెప్తాడు. జగన్ కి ఏ మాత్రం చిత్త శుద్ధి ఉన్నా కూడా స్వచ్ఛందంగా 2024 ఎన్నికల బరిలో నుండి వైసీపీ పార్టీ తప్పుకోవాలని మండిపడ్డారు. మాట తప్పి, మద్యపాన నిషేధం చెయ్యకుండా, అధిక ధరలతో కల్తీ మద్యం అమ్ముతూ ఆడవాళ్ళ తాళిబొట్ల తెంపుతున్నాడని వాపోయారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు ఓట్ల కోసం గ్రామాలకు వస్తే మహిళలు తరిమి తరిమి కొట్టాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు లక్ష్మి, రాజ్య లక్ష్మి, కవిత, పేట శారద, పేట గాయత్రి, భాగ్య లక్ష్మి, కావలి శారద, అనురాధ, జయలలిత, బత్తెమ్మ, విజయ, రాధ, మాధవి, మన్యం దేవి, నాయకులు తోట గణేష్, కావలి శివకుమార్, పేట చంద్ర శేఖర్, రవి కుమార్ రెడ్డి, చిరంజీవి, జ్యోతి రామ్, బాలాజీ, వెంకట రమణ, నితీష్, రాజేష్, హేమంత్ గౌడ్ , ముదుసు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాపు సంక్షేమ సేనకు మూకుమ్మడి రాజీనామా



శతఘ్ని న్యూస్: మదనపల్లి: రాష్ట్ర కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ చేగొండి హరిరామజోగయ్య చేస్తున్న పని తీరును ఆదివారం జనసేన పార్టీ కార్యాలయంలో కాపు సంక్షేమ సేన మండలం అధ్యక్షులు కమిటీ మెంబెర్స్ విమర్శించారు. ఈ సందర్భంగా కాపు సంక్షేమ సేన మండల అధ్యక్షులు జంగాల గౌతమ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కులాలు, పార్టీల వారీగా విభజించి పార్టీలలో చీలికలు తెస్తూ నియోజకవర్గంలో వర్గాలుగా విడగొడుతున్నారని అన్నారు. గత 5 సంవత్సరాలుగా మండలంలో పనిచేస్తున్నామని కనీసం పలనా వ్యక్తి పేరు పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకొని వెళ్తున్నామని మండల కమిటీని కానీ గ్రామ కమిటీలను కానీ మాట్లాడిన తరువాత పంపించాలని ప్రశ్నించారు. కావున మా మదనపల్లి మండలం తరుపున మూకుమ్మడిగా రాజీనామా చేస్తున్నామని అన్నారు. మాకు రాజకియ నాయకుడు అయినా కుల నాయకుడు అయినా శ్రీ పవన్ కళ్యాణ్ గారే ఆయన అడుగు జాడల్లో నడుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జంగాల శివరాం, గజ్జల రెడ్డెప్ప, గ్రానైట్ బాబు, నాగవేణి, జవిలి మోహన్ కృష్ణ, చంద్రశేఖర, తదితరులు పాల్గొన్నారు.




## బొరుసు ఉమామహేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసిన బొంతు



శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గం, మలికిపురం మండలం, రామరాజులంక గ్రామంలో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు బొరుసు ఉమామహేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు బొంతు రాజేశ్వరరావు, ఎంపీపీ మేడిచర్ల సత్యవాణి రాము, మలికిపురం మండల అధ్యక్షులు మల్లిపూడి సత్తిబాబు, రాజోలు మండల అధ్యక్షులు సూరిశెట్టి శ్రీనివాసరావు జనసైనికులు.

## పార్వతీపురం మున్సిపాలిటీ జనసేన ఆత్మీయ సమావేశం



శతఘ్ని న్యూస్: పార్వతీపురం మున్సిపాలిటీ ఆదివారం జనసేన సీనియర్ నాయకులు చందక అనీల్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ అన్ని వార్డ్ లలో ఉన్న కార్యకర్తలతో ఆదివారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ ఆత్మీయ సమావేశంలో ఎలక్షన్స్ వరుకు మన బాధ్యత, పట్టణ ప్రజల్లోకి తీసుకొని వెళ్ళవలసిన అంశాలు, వార్డ్ పర్యటన, బూత్ మేనేజ్మెంట్ అలా మరికొన్ని కీలక అంశాలపై చర్చించుకున్నారు. అనంతరం నాయకులు, కో ఆర్డినేటర్స్ మాట్లాడుతూ వార్డ్ లో ప్రజలకు రాజకీయ వాస్తవాలు తెలియజేయాలి అని అలాగే జనసేన – తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలు అలానే ఉంటాయి అని ప్రతి వార్డ్ లలో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని వారి అభిప్రాయాలు వ్యక్త పరిచారు. ఈ సమావేశంలో పట్టణ సీనియర్ నాయకులు చందక అనీల్, రాజాన రాంబాబు, ఇజ్జాడ కాళీ, నెయ్యిగాపుల సురేష్, బంటు శిరీష్, మానేపల్లి ప్రవీణ్, సిరిపురపు గౌరీ, రాజాన బాలు, బోనెల గోవిందమ్మ, వంగలపుడి నాని, సొంటేన శ్రీను, పైలా శ్రీను, గునాన నరేష్, చింతాడ ముఖేష్, రౌతు బాలు, బి.గణేష్, అద్దాల కార్తీక్, ఏ.సింహాచలం, ఎం.తిరుపతిరావు, ఆర్. నారాయణ రావు, హెచ్.కిరణ్ కుమార్, జి.రాంబాబు, గోష్, ఎం.అప్పల, ఎస్ రమేష్, జి.మురళి, ఎల్ రామకృష్ణ, ఎం.శ్రీహరి, ఎం.సతీష్ కుమార్, కడగల శ్యాంసుందర్, కొల్లేపర్ తేజ, రెడ్డి సంతోష్ కుమార్, ఎల్. వరుణ్ కుమార్, కె.రమేష్, బూరెలు కిరణ్, పి.రవికుమార్, బి.వెంకీ, సంతోష్ రామ్ చరణ్, జి.ప్రసాద్, సి.హెచ్.నగేష్, జి.పవన్ కుమార్, సంబాన కూర్మ, ఈ.కృష్ణ సాయి, ప్రవీణ్, జి.వంశీకృష్ణ, కోరాడ మౌళి, భాస్కర్, టి.సుధాకర్, ఎస్.జానీ, శ్రీను, రాజ్ కుమార్, బంటువల్స రవి తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 04 మార్చి 2024





## జగన్ రెడ్డి నిజ స్వరూపం మరోసారి బయట పడింది

శతఘ్ని న్యూస్: మదనపల్లి: నా ఎస్టీ లు నా ఎస్సీ లు నా బీసీలు మైనారిటీ లు అని దొంగ పలుకులు పలికే ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డి నిజ స్వరూపం మరోసారి బయట పడిందని జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి కమ్మవీధిలో జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు కార్యకర్తలతో కలసి విలేకర్ల సమావేశంలో విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లా లో రెంటచింటల గ్రామంలో సామినిబాయి అనే ఎస్టీ మహిళా తాగడానికి నీళ్ల కోసం వాటర్ ట్యాంక్ దగ్గరికి వెళ్తే ఆమె తెలుగుదేశం పార్టీ సానుభూతి పరురాలు అని కక్ష కట్టి ఆ ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్ తో తొక్కించి చంపడం జరిగింది.కనీసం బాధ్యత గల ప్రభుత్వం కనీసం అనుమానస్పద మృతి అని రాయకుండా ఏకంగా ఆక్సిడెంటల్ మృతి రాసి కేసు క్లోజ్ చేసే ప్రయత్నం చేస్తున్న జగన్ ఎంతటికి దిగజారిపోయాడని జనసేన పార్టీ తరుపున ప్రశ్నించారు. దళిత యువకుడిని చంపి వాళ్ల ఇంటికి డోర్ డెలివరి చేసిన వ్యక్తికి అతను ఎదో స్వాతంత్ర సమరయోధుడని అతనికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చాడు, కరోనా సమయంలో మాస్క్ లు లేవని ప్రశ్నించిన డాక్టర్ సుధాకర్ గారిని ఆత్మ క్షోబకి గురి చేసి ఆయన చావు కి కారణం అయ్యాడని విమర్శించారు. సొంత తల్లి, చెల్లి బాబాయ్ కూతురు ప్రెస్ మీట్ పెట్టి జగన్మోహన్ రెడ్డి హంతకులను ప్రోత్సహించే రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదని, హంతకులు పాలించే వారికీ ఓటు వేయద్దని అంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, జిల్లా జాయింట్ సెక్రటరీ లు సనా ఉల్లా, గజ్జల రెడ్డెప్ప, రూరల్ మండలం అధ్యక్షులు గ్రానైట్ బాబు, రామసముద్రం అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర, ఐటీ విభాగ నాయకులు లక్ష్మి నారాయణ, లవన్న, వీరమహిళ పట్టణ సెక్రటరీ నాగవేణి, జవిలి మోహన్ కృష్ణ, రూరల్ ప్రధాన కార్యదర్శి జంగాల గౌతమ్, జాయింట్ సెక్రటరీ రెడ్డి శేఖర్ రెడ్డి, నరేష్, సెక్రటరీ జయ, జనర్దన్, రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, పట్టణ ఉపాధ్యక్షులు పురం నగేష్ తదితరులు పాల్గొన్నారు.




## మదనపల్లి జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: మదనపల్లి నియోజకవర్గం, స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో మదనపల్లి జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో రామసముద్రం మండలం గొల్లపల్లి, చొక్కా వాండ్లపల్లి, కురకపల్లి, రాగి మాకులపల్లి, బార్లపల్లి నుండి మంజునాథ్ మరియు సురేష్ ఆధ్వర్యంలో జనసేన చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి దారం అనిత, పట్టణ అధ్యక్షులు నాయిని జగదీష్ బాబు అధ్యక్షతన పెద్ద ఎత్తున దాదాపు 75 మంది యువత జనసేన పార్టీ కండువా కప్పుకొని పవన్ కళ్యాణ్ ఆలోచనలతో ముందుకు వెళ్తామని వ్యూహం అనేది పవన్ కళ్యాణ్ నిర్ణయిస్తారు, ఆయన ఆదేశానుసారం మదనపల్లి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించే దిశగా పనిచేస్తామని ముక్తకంఠంతో తెలియజేశారు. రాగిమాకులపల్లి నుండి, మంజునాథ్, నాని, భాస్కర్ రెడ్డి సురేంద్ర, ఆధ్వర్యంలో నాయుడు, మహేష్, శివ, శీన, రెడ్డి, నరసింహులు, మస్తాన్, సందీప్, పవన్, భగవాన్, గొల్లపల్లి నుండి సురేష్, గణేష్ ఆధ్వర్యంలో చలపతి, శ్రవణ్ కుమార్, రోహిత్, బాషా, గంగాధర, చొక్కోండ్లపల్లి పంచాయతీ నుండి కళ్యాణ్ గోపి ఆధ్వర్యంలో సురేందర్ రెడ్డి యువకుమార్ వెంకటేష్ గణేష్, కురకపల్లి నుండి గిరీష్ ఆధ్వర్యంలో మోహనా నరేష్, జనసేన పార్టీ కండువా కప్పుకొన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి జనసేన సీనియర్ నాయకులు దారం హరి ప్రసాద్ మదనపల్లి జనసేన నాయకులు శంకర, అశోక్, ధరణి, జనసేన సోను, సుప్రీమ్ హర్ష, నవాజ్, శేఖర, సాయి, భాను, సందీప్, నవీన్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.




## అగ్రహారంలో ఇంటింటి ప్రచారం



శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా రాజంపేట పట్టణం అగ్రహారంలో జనసేన పార్టీ ఇంటింటికి ప్రచారం సందర్భంగా రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజుని జానీబాషాపురం నుండి అగ్రహారం వరకు జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పూలదండలు, మేళతాలాలు, బాణసంచా కాల్చుతూ ఘన స్వాగతం పలికారు. ముందుగా అగ్రహారంలో వెలసిన గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అడుగడుగునా అశేష ప్రజాదరణతో ఇంటింటికి జనసేన పార్టీ సిద్ధాంతాలు ఎన్నికల గుర్తు గాజు గ్లాసును వివరిస్తూ ప్రజా ఆశీర్వాదాలతో ప్రచారం చేసారు. అనంతరం జనసేన నాయకులు కొండేటి రవి కుమార్ ఏర్పాటు చేసిన విందులో జనసేన నాయకులు,జనసైనికులు,వీరమహిళలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు శింగంశెట్టి నరేంద్ర, మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, పోకల ప్రభాకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదమరాజు శ్రీనివాసుల రాజు, గుణకల చిన్న, శివ, మరియు జనసేన పార్టీ నాయకులు చల్లా సుధాకర్, దీపు, శివ, హరి, ఆకుల చలపతి, గురివిగారి వాసు, కెఆర్, పివిఆర్ కుమార్, గణేష్, కిచ్చగారి శివయ్య, రాజా ఆచారి, చల్లా మధు, అబ్బిగారి గోపాల్, ఈశ్వర, బాలాజి, రాజేష్ వర్మ, శంకర్ రాజు, సాయి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం




శతఘ్ని న్యూస్: విజయవాడ తూర్పు నియోజకవర్గం 17వ డివిజన్లో జనసేన పార్టీ నగర కార్యదర్శి గుండు రాము ఆధ్వర్యంలో జనసేన పార్టీ నూతన కార్యాలయాన్ని జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థి తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు మరియు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి విజయవాడ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులు, నగర కమిటీ, సభ్యులు వీర మహిళలు, జనసైనికులు, తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పొక్కునూరులో పల్లె పథాన జనసేన




శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా, నందిగామ నియోజకవర్గం, చందర్లపాడు మండలం పల్లె పథాన జనసేన కార్యక్రమంలో భాగంగా నందిగామ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి పొక్కునూరు గ్రామంలో పర్యటించారు. గ్రామస్తులతో మాట్లాడి గ్రామంలోని సమస్యలను తెలుసుకున్నారు. చాలా కాలంగా పొక్కునూరు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు అనుకొని ఉన్న బావిని సందర్శించారు. పాఠశాలకు ఆనుకొని ఉన్న బావికి ఎటువంటి గ్రిల్ లాంటివి లేకుండా ఉండటం వల్ల పాఠశాలలోని పిల్లలకు ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు రమాదేవికి చెప్పి వాపోయారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ త్వరలో ఈ విషయాన్ని సంబంధిత ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళి ఈ సమస్యకు పరిస్కార దిశగా ప్రయత్నం చేస్తానని గ్రామస్థులకి మాట ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో నందిగామ నియోజకవర్గం జనసేన-టీడీపి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్యకి ఓటు వేసి గెలిపించి నందిగామలోని ప్రతి గ్రామం అభివృద్ధికి మీ వంతు కృషి మీరు కూడా చెయ్యాలని వారికి తెలియచేశారు. అదే గ్రామానికి చెందిన ఒక మహిళ గతవారం జనసేన కండువా కప్పుకున్నందుకు ఆమెపై అక్రమంగా మద్యం అమ్ముతోందని రాత్రి ఆ మహిళను పోలీస్ స్టేషన్ కి తీసుకుని వెళ్ళారని రమాదేవి ముందు కంటతడి పెట్టింది. ఆమెను రమాదేవి ఓదార్చి వచ్చేది టిడిపి-జనసేన ప్రభుత్వం అని ఈ ప్రభుత్వం చేస్తున్న దాస్టికాలకు ముగింపు వచ్చే ఎన్నికల తరువాత జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్డెల్లి సుధాకర్, కుడుపుగంటి రామారావు, మండల ఉపాధ్యక్షుడు పురంశెట్టి నాగేంద్ర, గ్రామ అధ్యక్షుడు శ్రీనివాసరావు, మణికంత, వెంకట నరసమ్మ, పవన్ ఆర్మీ టీం, జనసైనికులు మరియు వీర మహిళలు పాల్గొనడం జరిగింది.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 04 మార్చి 2024




## ముత్తుకూరు మండల జనసేన సమన్వయ కమిటీ నియామకం



శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మండల కేంద్రంలో ఆదివారం సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో జనసేన పార్టీ సమన్వయ కమిటీ నియామకం జరిగింది. జనసేన పార్టీ సమన్వయ కమిటీ ముత్తుకూరు మండల అధ్యక్షుడిగా షేక్ రహీం, ఉపాధ్యక్షుడిగా బోల అశోక్, ప్రధాన కార్యదర్శిగా రాగల వెంకటేష్, కావలి పవన్, కోశాధికారిగా కావలి మస్తాన్, పలాల్ల శ్రీను అధికార ప్రతినిధి పట్టపు నవీన్, కార్యదర్శి దగ్గోలు సుమన్, కమిటీ సభ్యులు మరో 20 మందితో కలిపి కమిటీని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ ఈ యొక్క కమిటీ ముఖ్య లక్ష్యం రేపు జరగబోయే ఎన్నికల్లో జనసేన-తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుంది. అదేవిధంగా రాబోయే స్థానిక ఎన్నికలలో కూడా జనసేన పార్టీ బలం జనసేన సత్త ఏంటి అనేది చూపించబోతున్నాం ఈ రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలని యువతని కాపాడడం కోసం పవన్ కళ్యాణ్ వేసే ప్రతి అడుగులో కూడా సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ అడుగులు వేస్తూ ఆయన నిర్ణయాన్ని శిరసా వహిస్తూ ఈ కమిటీ పని చేస్తుంది. ఎన్నికల తరుణంలో ఎంతోమంది నాయకులు పుట్టుకొస్తారు ఎన్నికల అనంతరం అదృశ్యం అయిపోతారు అటువంటివి జనసేన పార్టీ పరిగణలోకి తీసుకోబడదు ఎవరైతే నీతి నిజాయితీగా జనసేన జెండా పట్టుకొని కష్టకాలంలో కూడా జనసేన పార్టీ కోసం పోరాటం చేస్తారు వాళ్లకి ఎప్పుడు కూడా జనసేన పార్టీ అండగా ఉంటది. వాళ్ళ కుటుంబాలని కంటికి రెప్పలా కాపాడుతుంది రేపు రాబోయే ప్రజా ప్రభుత్వంలో జనసేన సత్తా ఎలా ఉంటాది సర్వేపల్లి నియోజకవర్గంలో మన బలాన్ని చూపించబోతున్నాం కాబట్టి కమిటీ సభ్యులందరికీ కూడా సాధారంగా సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నుంచి ఉదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఇదే ఉత్సాహంతో మనందరం కూడా కలిసికట్టుగా ముత్తుకూరు మండలంలోని 22 పంచాయతీలో కూడా గ్రామ కమిటీలు వేసి పార్టీని ఇంకా బలంగా ముందుకు తీసుకు వెళ్లాం వెళ్తారని మీ మీద నమ్మకంతో ఈ యొక్క కమిటీని నియమించడం జరిగింది. రేపు రాబోయే రోజుల్లో యువశక్తి యువత రాజకీయాల్లోకి వస్తే గ్రామాలు ఇంత అభివృద్ధి చెందాయా అనేటువంటి విషయాన్ని మనం చూపించబోతున్నామని అన్నారు.

## జంగారెడ్డిగూడెంలో తెలుగుదేశం-జనసేన సమన్వయ కమిటీ సమావేశం



శతఘ్ని న్యూస్: చింతలపూడి నియోజకవర్గం, జంగారెడ్డిగూడెంలో తెలుగుదేశం-జనసేన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ సొంగ రోషన్ కుమార్ ఏర్పరిచిన సమన్వయ కమిటీ సభకు జనసేన ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి పోలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ చిర్రి బాలరాజు, ఏలూరు తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి గోరుముచ్చు గోపాల్ యాదవ్, పోలవరం నియోజకవర్గం మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సభలో చిర్రి బాలరాజు ప్రసంగిస్తూ రాక్షస పాలన నుంచి విముక్తి పొందాలంటే జనసేన-తెలుగుదేశం ఐక్యతగా ఉండాలని, రానున్న రోజుల్లో జనసేన-టీడీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు జనసేన యువతను కలుపుకొని ముందుకు సాగాలని ఆయన సూచించారు. మరీ ముఖ్యంగా సొంగ రోషన్ కుమార్ ని అధిక మెజారిటీతో గెలిపించాలని చింతలపూడి నియోజకవర్గ ప్రజలకు ఆయన సూచించారు.

## వరదయపాలెం మండలంలో జనసేన పార్టీలో భారీ చేరికలు



శతఘ్ని న్యూస్: సత్యవేడు నియోజకవర్గం: వరదయపాలెం మండలం, బతలవల్ల పంచాయతీలో ఆదివారం వరదయ్య పాలెం మండల అధ్యక్షులు అంబటి చిరంజీవి యాదవ్ అధ్వర్యంలో జనసేన నాయకుడు కుల శేఖర్ రెడి అధ్యక్షతన బతలవల్లం పంచాయితీ పరిదిలోని చదులపకం నుంచి జనసేన పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ జనసేన & తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థిని గెలిచాలని చెప్పడం జరిగింది. కుల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజ ప్రభుత్వాన్ని మనమంతాగెలిపించుకోవాలి జనసేన&తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థిని గెలిచాలని చెప్పడం జరిగింది. మండల ఉపాధ్యక్షులు తొండంబట్టు శేఖర్ & దేవళ్ళ తులసి రామ్ మాట్లాడుతూ జనసే పార్టీ తరుపున బూత్ స్థాయిలో బలంగా పనిచేయాలని జనసైనికులకు చెప్పడం జరిగింది. ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడూతూ.. వ్యూహం పవన్ కళ్యాణ్ గారిది, గెలుపుకంటే కూడా మెజార్టీ ముఖ్యమని, సత్యవేడు ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకొని పవన్ కళ్యాణ్ గారికి చంద్రబాబు నాయుడు గారికి బహుమతిగా ఇవ్వాలని తెలియజేసారు. మండల అధ్యక్షుడు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం, మండల నాయకులు దినేష్, సంయుక్త కార్యదర్శి యుగంధర్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## లింగోలు సత్యవాణికి నివాళులర్పించిన డి.ఎం.ఆర్ శేఖర్



శతఘ్ని న్యూస్: అమలాపురం రూరల్ మండలం, ఏ.వేమవరం గ్రామంలో ఇటీవల మరణించిన లింగోలు సత్యవాణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను అమలాపురం జనసేన పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇంఛార్జి డి.ఎం.ఆర్ శేఖర్ పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.వేమవరం ఎంపీటీసీ సభ్యులు లింగోలు సత్యనారాయణ(సత్తులు), ఏ.వేమవరప్పాడు గ్రామ ఉపసర్పంచ్ వాకపల్లి వెంకటేశ్వరరావు, పోలిశెట్టి కన్న, గంగాబత్తుల కిషోర్, ఉద్దిశపు నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కాపు సంక్షేమ సేన నాయకులకు స్వాగతం పలికిన కళ్యాణదుర్గం జనసేన

శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో కాపు సంక్షేమ సేన సంఘం సమావేశం కోసం జనసేన పార్టీ అనంతపురం పట్టణ ముఖ్య నాయకులు కాయగూరల లక్ష్మీపతి, జనసేన పార్టీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మురళీకృష్ణ, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సంజీవ రాయుడు, జనసేన పార్టీ జిల్లా ముఖ్య నాయకులు లాయర్ దివాకర్, జనసేన పార్టీ అనంతపురం టౌన్ ఉపాధ్యక్షులు ఆదినారాయణ మరియు జిల్లా కాపు సంక్షేమ సేన ముఖ్య నాయకులు కళ్యాణదుర్గంకు వచ్చిన సందర్భంగా జనసేన పార్టీ తరపున వీరికి స్వాగతం పలుకుతూ.. కళ్యాణదుర్గం నియోజకవర్గం జనసేన-టిడిపి పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ పర్సన్ & జిల్లా జాయింట్ సెక్రెటరీ బాల్యం రాజేష్ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం జనసేన వీరమహిళ షేక్ తార, కళ్యాణదుర్గం నియోజకవర్గం స్పోక్ పర్సన్ & మైనారిటీ హెడ్ సయ్యద్, కళ్యాణదుర్గం రూరల్ మండల కమిటీ సభ్యుడు అనిల్ పాల్యం, మల్లాపురం జనసైనికుడు మల్లికార్జున మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.



## పోలియో రహిత భారత్ లక్ష్యం: ఆళ్ళ హరి



శతఘ్ని న్యూస్: గుంటూరు, ‘నేషనల్ ఇమ్యునైజేషన్ డే’ను పురస్కరించుకుని ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత భారత్ లక్ష్యంగా అందరూ కృషి చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కల పంపిణీ జరుగుతుందన్నారు. ఈ నెల 4 న గ్రామీణ ప్రాంతాల్లో, 6న పట్టణ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కల పంపిణీ చేయనున్నారని ఆళ్ళ హరి తెలిపారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 04 మార్చి 2024








## విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు

శతఘ్ని న్యూస్: విశాఖ, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, ఉక్కు కార్మాగారానికి మైన్స్ కేటాయించాలని విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఆదివారం కూర్మన్నపాలెం దీక్షా శిబిరం నుంచి సిటీలో ఉన్న జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు మహా పాదయాత్ర చేపట్టిన సందర్భంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్ని సందర్భాల్లో మా పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేసిన సందర్భంగా గాజువాక ఇంచార్జ్ పీఏసీ సభ్యులు కోన తాతరావు ఆదేశాలతో మహా పాదయాత్రలో పాల్గొనడం జరిగింది. పాదయాత్రలో కోన తాతారావు రాష్ట్ర కార్యదర్శి గడసాల అప్పారావు, రౌతు గోవిందరావు, కాదా శ్రీను, గవర సోమశేఖర్, సాడే రామారావు, జగన్నాథ వెంకటరమణ, ఎలమంచిలి సంజీవ్, అట్ట అప్పారావు, జ్యోతి రెడ్డి, ఇంద్ర ప్రియదర్శన్, శంకర్, స్వరాజ్, సంజీవ్, యోగి, సునీల్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజం కోసం చేయి చేయి కలపండి!




శతఘ్ని న్యూస్: వైజాగ్ సౌత్: పిల్లల్లో అంగ వైకల్యానికి ప్రధాన కారణమైన పోలియో మహమ్మారిని దేశం నుంచి తరిమి కొట్టి తద్వారా పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ చేయి చేయి కలపాలని విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు పిలుపు నిచ్చారు. మార్చి 3 ఆదివారం జరిగిన పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు దేశంలో పిల్లలను పోలియో మహమ్మారి కబళించి వేసిందని, కానీ దేశ వ్యాప్తంగా ప్రతి ఏటా పోలియో చుక్కలు వేసే కార్యక్రమాలు ప్రారంభమైన తరువాత మన దేశంలో పోలియోకు స్థానం లేకుండా పోయిందని హర్షం వ్యక్తం చేశారు. అయితే ఈ మహమ్మారి ప్రస్తుతం పూర్తిగా తగ్గిపోయినప్పటికి దీనీ పట్ల ఏమాత్రం అలసత్వం వహించకుండా ప్రభుత్వం పోలియో చుక్కలు వేసేటప్పుడు ప్రతి ఒక్కరు తమ విధిగా పోలియో చుక్కలు వేసే సిబ్బందికి సహకరించి 5సంవత్సరాలు వయస్సు లోపు వున్న తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శానిటరీ ఇన్స్పెక్టర్ కాశీరావు, సచివాలయ శానిటేషన్ సెక్రటరీ శశి, బాల, ఆశావర్కర్ నాగలక్ష్మి, బృంద సభ్యులు తులసి, ప్రసన్న, లక్ష్మి తదితరులు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

## ఘనంగా ఆరుట్ల లోక్మంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



శతఘ్ని న్యూస్: జనగామ: తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజాసేవకుడు, అందరి ఆపదలు తన ఆపదగా భావించి సేవ చేసే మన జనగామ ముద్దుబిడ్డ రెడ్డి సంఘం రాష్ట్ర నాయకుడు ఆరుట్ల లోక్మంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో గుడిసె వాసులకు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ అధ్యక్షులు జోగు భాస్కర్, ఇటికల శంకర్, అశోక్ యాదవ్, జోగు ఉదయ్, నరేంద్ర పవన్, సాయి, మను, ఉదయ్, తాళ్ల శివ, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసిలలో ఏ తెగకు అన్యాయం జరిగినా ఊరుకోం



శతఘ్ని న్యూస్: పాడేరు: ఆదివాసిలలో యేతెగకు అన్యాయం జరిగినా ఊరుకోం అని జనసేన పార్టీ రూరల్ జిల్లా జాయింట్ సెక్రెటరీ కిల్లో రాజన్(ఎల్ ఎల్ బి) పేర్కొన్నారు..వాల్మీకి సామాజికర్గానికి వెబ్ సైట్లో లేకుండా చేయడం వెనుక ఆంతర్యమేమీటో, వైసీపీ ప్రభుత్వం వాల్మీకి సామాజిక వర్గానికి సమాధానం చెప్పండి, తరతరాల నుండి గిరిజనతెగలోఉంది, మిగతా తెగల వారు కలసిమెలసిఉన్న ఆదివాసీల ఐక్యతను, దెబ్బతీసేందుకు ఈ కుట్ర చేస్తున్నట్టు అనుమానం వ్యక్తం చేస్తున్నాం, దీనికి గల పరమార్థాన్ని సత్వరమే అధికారులు వెల్లడించాలని డిమాండ్ చేశారు. బాధ్యత ఉన్న ఆదివాసిగా సాటి ఆదివాసి తెగకు అన్యాయం జరిగితే ఊరుకోబోమని చెప్పారు. బీసీ కులాలకు చెందిన, బోయావాల్మికి, బెంతో ఒరియాలను, ఎస్ టి జాబితాలో చేర్చడానికి ఒప్పందం కుదుర్చుకుని కుస్తీ పడుతున్న మీరు, అనాదిగా గిరిజన తెగలలో ఉన్న వాల్మీకి తెగనుఎంకారణం చేత వెబ్ సైట్లోతొలగించారో సమాధానం చెప్పాలి. దీని మేము తీవ్రంగా కండిస్తున్నాం, సత్వరమేవెబ్ సైట్లో చేర్చాలి లేదంటే ఉద్యమం చేయకతప్పదని హెచ్చరించారు.

## నిరుపేదకుటుంబాలకు కష్టం వస్తే ఆదుకునే పార్టీ జనసేన పార్టీ



శతఘ్ని న్యూస్: ఆత్మకూరు: జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గం ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ సూచన మేరకు జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు & ఆత్మకూరు నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు దాడి భాను కిరణ్ మరియు ఆత్మకూరు నియోజవర్గ జనసేన పార్టీ ఐటీ కోఆర్డినేటర్ పులిపాటి అనిల్ కుమార్ ల సహకారంతో ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మకూరు నియోజకవర్గం, సంగం మండలం, సిద్దిపురం పంచాయతీ పరిధిలో ఉన్న అనసూయ నగర్ గ్రామంలోని అత్తిపాటి శ్రీనయ్య, పాకం లీలమ్మ ఈ రెండు నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులను జనసేనపార్టీ సంగం మండల నాయకులు & సంగం మండల చిరంజీవి యువత అధ్యక్షులు అత్తిపాటి కృష్ణమోహన్ మరియు సంఘం మండల జనసేన పార్టీ నాయకులు నెల్లూరు వెంకటేశ్వర్లు సమీక్షలో జనసేన పార్టీ తరపున ఈ రెండు నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులను సంఘం మండల జనసేన పార్టీ నాయకులు మరియు జనసైనికులు, వీర మహిళలతో కలిసి నెలకు సరిపడ నిత్యవసర సరుకులను ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఉపాధ్యక్షులు & ఆత్మకూరు నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు దాడి.భాను కిరణ్ చేతుల మీద అందించడం జరిగినది. రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ–తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మనవి. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సంగంమండల నాయకులు & సంగం మండల చిరంజీవి యువత అధ్యక్షులు అత్తిపాటి కృష్ణమోహన్, సంగం మండల జనసేన పార్టీ నాయకులు నెల్లూరు వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ సంఘం మండల నాయకులు రాపిన గురవరాజ్, సంగం మండల పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు హరిబాబు, జనసేన పార్టీ సంఘం మండల కార్యదర్శి దంతాల హజరత్, సంగం మండల నాయకులు గుంజి జైరాజ్, మండల నాయకులు చల్ల చిరంజీవి మరియు జనసైనికులు పవన్ కళ్యాణ్ గారి అభిమానులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆజాద్ నగర్ లో మహిళలతో మాటామంతి 43వ రోజు




శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్: జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 43వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని స్థానిక 40వ డివిజన్ ఆజాద్ నగర్ లో పర్యటించి స్థానిక మహిళలతో మమేకమై డివిజన్ పరిధిలో సమస్యలను తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ రెడ్డి నిస్సిగ్గుగా రాష్ట్ర సచివాలయాన్ని హెచ్ డీఎఫ్ సి బ్యాంకుకు 370కోట్లకు తాకట్టు పెట్టడం సిగ్గుచేటని రాష్ట్ర ప్రతిష్టకు ఈ చర్య భంగం కలిగించే విధంగా ఉందని జగన్ రెడ్డి నిర్మాణ దశలో ఉన్న అమరావతిని పక్కకుపెట్టి మూడు రాజదానుల జపం చేసి ఎక్కడా రాష్టానికి రాజదాని లేకుండా చేసి తీరా ఉన్న సచివాలయాన్నే బ్యాంకులకు తాకట్టు పెట్టడాని ఇంతకంటే దుర్మార్గపు చర్య మరొక్కటి ఉంటుందా కాబట్టి ప్రజలంతా గమనించాలి నేడు సచివాలయాన్ని తాకట్టు పెట్టినోడు మళ్ళీ అధికారంలోకి వాస్తే మన ఆస్తులుసైతం లాక్కొని అమ్ముకునే పరిస్థితులు దాపరిస్తాయని కనుక మనమందరం మేల్కొని జనసేన టీడీపీలకు ఓటు వేసి ఉమ్మడి ప్రభుత్వ స్థాపనకు తోడ్పడాలని రాష్ట్ర అభివృద్ధి భవిష్యత్తు బాధ్యత పవన్ కళ్యాణ్ నారా చంద్ర బాబు నాయుడు చూసుకుంటారని అన్నారు. వీటితో పాటు స్థానిక డివిజన్ లో మురుగుకాలువలలో చెత్త తీసి నెలరోజులైన రోడ్ల మీదనే అలాగే ఉంచుతున్నారని మున్సిపల్ అధికారులు ఈ పద్ధతులు మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరమహిళలు, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 04 మార్చి 2024




## ఇళ్ళ కోసం యుద్ధానికి మేము సిద్ధమే

శతఘ్ని న్యూస్: కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో స్థానిక 11వ డివిజన్ నూకాలమ్మ గుడి ప్రాంతంలో జంప అప్పల రమణ ఆధ్వర్యంలో మన నివాసానికి ఇళ్ళ కోసం యుద్ధానికి మేము సిద్ధమే అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ శాసనసభ్యులు ద్వారంపూడి స్థానిక 10, 11, 12 డివిజను ప్రజలను యు.కొత్తపల్లి తీసుకెళ్ళి ఇక్కడ లే-అవుటులో మీకు ఇళ్ళు ఇచ్చేసామని ఒక కార్యక్రమం చేసారు. కొమరిగిరి తీసుకెళ్ళి అక్కడ పట్టాలిచ్చానని చాలా గొప్పగా చెప్పుకుంటున్నారనీ, 889 పట్టాలు నేను ఇచ్చాను అని చెప్పుకోడం సంతోషమనీ కానీ ఇక్కడ ఒక్క విషయం గుర్తించాలనీ నలభైవేల జనాభా ఇరవైవేల ఓటరులు ఉండగా కేవలం 889 మందికి మాత్రమే ఆయన పట్టాలు ఇవ్వడం జరిగిందని గమనించాలన్నారు. ఇది స్వయంగా ఆయన నోటితో చెప్పిన విషయాన్ని చెప్పారనీ ఇది కేవలం రెండుశాతమనీ పైగా మీఅందరికీ ఇళ్ళు కట్టుకోడానికి లోన్లు శాంక్షన్ చేయిస్తాననీ అన్నారు ఉన్న పదిరోజుల సమయంలో కాగితలమీద ఉన్న పట్టాలని నేలమీద చూపెట్టడానికే సరిపోదు ఈలోగా ఎన్నికల కోడ్ వచ్చేస్తుంది కాలం సరిపోదు ఎందుకు ఈ శుష్కవాగ్దానాలు అని ప్రశ్నించారు. అరవైనెలల అధికారాన్ని అనుభవించి ఎన్నికలు నెలరోజులు పెట్టుకుని ఇప్పుడు ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తూ మాయమాటలు చెప్పడం ద్రోహం కాదా అన్నారు. ఇన్నాళ్ళు భూకబ్జాలు, దౌర్జన్యాలు జరుపుతూ ఉదాశీనంగా ఉండి ఇప్పుడు సుమారు ముప్పైవేలమందికి ఇళ్ళు ఇచ్చానని చెప్పడం కేవలం ఎన్నికల్లో లబ్దిపొందడానికి తప్ప చిత్తశుద్దిగా చేసినది కాదని దుయ్యబట్టారు. ఇక్కడ వారికి వన్ టైం సెట్టిల్మెంట్ అని చెప్పి పదివేల రూపాయలు కట్టించుకుని ఒరగబెట్టింది ఏమీలేదని తూర్పారబట్టారు. ఒకనాడు ఇక్కడే మా తండ్రిగారు ముత్తా గోపాలకృష్ణ రాజశేఖర్ రెడ్డి హయాములో కేవలం అయిదు సంవత్సరాలలోనే శంఖుస్థాపన చేసి ఇళ్ళు పూర్తిచేసి తాళాలు లబ్దిదారులకి ఇచ్చి గృహప్రవేశం చేయించడం జరిగిందనీ అదీ చిత్తశుద్ధి అంటే అని హేళనచేసారు. ముప్పైవేల మంది కాకినాడ ప్రజలని నగరబహిష్కరణ చేపించారు, మీ నాయకులకి, మీ మనుషులకి మాత్రం నగరంలోనే ఇళ్ళుకేటాయించి కట్టి ఇస్తున్నారనీ దీన్నే ద్వంద్వ విధానం అంటారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి కిషోర్ కుమార్, చింతా గోపాలకృష్ణ, ప్రసాద్, డేవిడ్, కర్రి సత్యసాయి, వెంకటేష్, సతీష్, శ్రీకాంత్, పెమ్మాడి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన, టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్ధి థామస్ గెలుపుకు కృషిచేస్తాం



శతఘ్ని న్యూస్: గంగాధర నెల్లూరు నియోజకవర్గం: ఎస్ ఆర్ పురం మండల కేంద్రంలో జనసేన పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య కారణం గత కొద్ది రోజులుగా వస్తున్న జనసేన, టీడీపీ కలిసి ఎన్నికల ప్రచారం చేయడం లేదని, అలాగే టీడీపీ వారు జనసేన పార్టీ నాయకులను విస్మరిస్తున్నారని వస్తున్న అసత్య ప్రచారలను తిప్పి కొట్టండం జరిగింది. జనసేన, టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్ధి థామస్ గెలుపుకు కృషిచేస్తామని ఎస్ ఆర్ పురం మండల అధ్యక్షుడు, చిరంజీవి, పెనుమురు మండల అధ్యక్షుడు శ్రీనివాస్, గంగాధర నెల్లూరు మండల అధ్యక్షడు సురేష్ రెడ్డి, ఐటీ కోఆర్డినేటర్ రూపేష్, జనసేన నాయకులు, సురేష్ సామంతి, ఎస్ ఆర్ పురం మండల ఉపాధ్యక్షులు చందు, చార్లెస్, బాల రాజు, బాలాజీ రెడ్డి, నాగరాజు, దేవ రామచంద్ర, పండు (గంగాధరం), పల సురేష్, కుమార్, సూర్య, వంశీ, సాయి ప్రకాష్, ఢిల్లీ, టీడీపీ నాయకులు నరసింహ రెడీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## రాజోలు నియోజకవర్గ జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం



శతఘ్ని న్యూస్: రాజోలు నియోజకవర్గ జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఎల్. ఎస్ ల్యాండ్ మార్క్ లో జనసేన పార్టీ సమన్వయ కర్త గుండుబోగుల పెద్దకాపు అద్యక్షన భారీ స్థాయిలో జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, వీర మహిళలు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన అడబాల తాతకాపు



శతఘ్ని న్యూస్: పి గన్నవరం: మామిడి కుదురు మండలం, లూటుకుర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మరియు బాడీలంక ప్రాథమిక పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్, పి గన్నవరం నియోజకవర్గ సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు అడబాల తాతకాపు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నామన వెంకటేశ్వరరావు వార్డు సభ్యులు అప్పన్న వెంకటేశ్వరరావు, వాన రాసి సూరిబాబు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన తెలుగుదేశం పొత్తు గెలవాలి

శతఘ్ని న్యూస్: పిఠాపురం: పిఠాపురంలో గడప గడపకు ప్రచారంలో భాగంగా జనసేన, తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి సీటు ఎవరికిచ్చినా మీరందరూ గెలిపించాలని ఆదివారం ప్రతి ఇంటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పాడ కొత్తపల్లి మండలం పాత ఇసుకపల్లి బిసి మహిళలకు భరోసా కల్పించిన జనసేన నాయకులు పాత ఇసుకపల్లిలో ఇళ్ల స్థలాలు ఇచ్చినట్టే ఇచ్చి వెనక్కి తీసుకున్నారని బాధితులు వాపోయారు. మాకు పథకాల కంటే మా పిల్లలు భవిష్యత్తు మాకు ముఖ్యమని అది ఒక్క తెలుగుదేశం జనసేనతోటే సాధ్యమని మాకు అర్థమవుతుందని మహిళలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పిండి శ్రీను, టైల్స్ బాబీ, ముప్పన రత్నం, మరియు పి.ఎస్.ఎన్. మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## రాజశేఖర్ ని పరామర్శించిన ఏపీ శివయ్య



శతఘ్ని న్యూస్: తవణంపల్లి: తవణంపల్లి మండలం మండలాధ్యక్షుడు రాజశేఖర్ ని పరామర్శించిన చిత్తూరు ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ఏపి శివయ్య. ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన తవణంపల్లి మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు రాజశేఖర్ గాయపడ్డారు. ఆయనను, కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. తొందరగా కోలుకుంటారని తెలియజేశారు. రాబోవు ఎన్నికల్లో పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లి మండలం నుండి ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించడంలో భాగస్వాములవుతారని ఏపీ శివయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పూర్ణచంద్ర, మండల ప్రధాన కార్యదర్శి ఉదయ్, జనసేన నాయకులు లోహిత్ మండలంలోని జనసేన నాయకులు, కుమరేష్, హేమంత్ పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 04 మార్చి 2024





## తునిలో ఘనంగా జనసేన కార్యాలయ ప్రారంభోత్సవం







శతఘ్ని న్యూస్: తుని నియోజకవర్గం, కోటనందూరు మండలం కె.ఎ మల్లవరం గ్రామంలో చిటికెల విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా జనసేన పార్టీ ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యనమల కృష్ణుడు హాజరవటం జరిగింది. అలాగే జనసేన పార్టీ తుని నియోజకవర్గం సమన్వయ కర్త చోడిశెట్టి గణేష్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శులు వంగలపూడి నాగేంద్ర, పలివెల లోవరాజు, కోటనందురు మండల అధ్యక్షులు పెదపాత్రుని శ్రీనివాసు, చిటికెల విజయ్ చేతుల మీదుగా పార్టీ కార్యాలయం ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యనమల కృష్ణుడు మాట్లాడుతూ తుని నియోజకవర్గంలో జనసేన పార్టీ ప్రారంభించటం చాలా సంతోషం అలాగే పొత్తులో భాగంగా తుని నియోజకవర్గంలో జనసైనికులకు ఎక్కడా కూడా గౌరవ తగ్గకుండా చూసుకుంటాను అదేవిధంగా మనం అధికారంలోకి వచ్చిన రాకపోయినా నేను ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చిన సరే మీకు తోడుగా ఉంటాను అని చెప్పటం జరిగింది. అలాగే జనసైనికులు మాట్లాడుతూ పొత్తులో భాగంగా జనసేన పార్టీ ప్రతీ జనసైనికుడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి యనమల దివ్యని అఖండ మెజార్టీతో గెలిపించే వరకు మా వంతు కృషి చేస్తాము అని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో కోటనందురు మండల టీడీపీ అధ్యక్షులు గాడి రాజుబాబు, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు నక్కా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అల్లు లోవరాజు, కోటనందూరు మండల కమిటీ సభ్యులు, తుని టౌన్ జనసేన నాయకులు అద్దేపల్లి బాలాజీ, తుని మండల జనసేన నాయకులు బొప్పన రాంబాబు, తొండంగి మండల ప్రధాన కార్యదర్శి గట్టెం నాగబాబు, తుని మండల ప్రధాన కార్యదర్శి నానాజీ మరియు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజవంతం చెయ్యటం జరిగింది.

## సిఎం జగన్ బెయిల్ రద్దు చేసి అరెస్ట్ చేయాలి: వబ్బిన సన్యాసి నాయుడు



శతఘ్ని న్యూస్: విజయనగరం, సిఎం జగన్ బెయిల్ రద్దు చేసి అరెస్ట్ చేయాలని సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ విజయనగరం జిల్లా అద్యక్షులు వబ్బిన సన్యాసి నాయుడు డిమాండ్ చేసారు. 40 వరకు సిబిఐ, ఈడి, అవినీతి కేసుల్లో ముద్దాయిగా ఉన్న జగన్ బెయిల్ ను రాష్ట్ర ప్రజలు రక్షణ కోసం రద్దు చేయాలని కాపు ఉద్యమ నేత వేల్పురి శ్రీనివాసరావు సిబిఐ డైరెక్టర్ కు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారని సన్యాసి నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క వర్గముకు రక్షణ లేదని, జగన్ సోదరి షర్మిల, సునీతలు కూడా జగన్ పాలన రాక్షస పాలన అని వివేకా హంతకుడి వైఎస్సార్ పార్టీని ఓడించాలని వారు ప్రజలకు పిలునిచ్చిన విసయాన్ని ఆయన గుర్తుచేశారు. నిత్యం పనికిరాని లేఖలు రాసే, కాపులు అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేని ముద్రగడ, జోగయ్యలు కూడా రాష్ట్ర సంక్షేమం కోసం జగన్ ను అరెస్ట్ చేయాలని, కనీసం ఒక్కసారి లేఖలు రాయాలి అని సన్యాసి నాయుడు విజ్ఞప్తి చేశారు. నియంత సిఎంగా ఉంటే వివేకానందరెడ్డి హత్య కేసులో ముద్దాయిలకు శిక్షలు అప్రోవరుగా మారిన దస్తగిరికి రక్షణ అసాధ్యం అని పేర్కొన్నారు. కావున చట్టం అందరికీ సమానం, అదే విధంగా అందరికి సమాన రక్షణ అనే రాజ్యాంగ సూత్రాన్ని పాటించాలని సన్యాసి నాయుడు గుర్తు చేశారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న వబ్బిన సన్యాసి నాయుడు



శతఘ్ని న్యూస్: శ్రీనగవరపు కోట: ఎస్.కోట మండలం, తిమిడి గ్రామములో పల్స్ పోలియో కార్యక్రమంలో జనసేన నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు, బొద్దం పిహెచ్ సి పరిది ఎం ఎల్ హెచ్ పి లావణ్య అంగన్వాడీ కార్యకర్త రొంగలి విజయ ఆశా వర్కర్లు సూరమ్మ, చంద్రమ్మ పాల్గొని 185 మంది పిల్లలకు పోలియోచుక్కలు వేశారు.

